# పాలకుర్తి వాణి

మన పల్లె.. మన ముచ్చట్లు

సంపుటి : 01 | సంచిక : 196 | వరంగల్ | శుక్రవారం, 24 ఏప్రిల్ 2026 | పేజీలు : 02


## నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఎర్రబెల్లి

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** బీఆర్ఎస్ పార్టీ పాలకుర్తి మండల అధ్యక్షులు పసునూరి నవీన్ కుటుంబ సభ్యులను మాజీ మంత్రి దయాకర్ రావు పరామర్శించారు. ఇటీవల నవీన్ తండ్రి సత్యనారాయణ మృతి చెందడంతో ఎర్రబెల్లి దయాకర్ రావు వారి ఇంటికి వెల్లి నవీన్ కుటుంబ సభ్యులను పరామర్శించారు. సత్యనారాయణ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. వారి వెంట బీఆర్ఎస్ పార్టీ జనగాం జిల్లా నాయకులు పల్లా సుందర్ రాంరెడ్డి,మండల నాయకులు, సోషల్ మీడియా నాయకులు యువజన నాయకులు తదితరులు ఉన్నారు.



## స్నేహితుని కూతురి వివాహానికి
# ఆర్థిక సాయం

**పాలకుర్తి వాణి, పాలకుర్తి :** పాలకుర్తి మండలం చెన్నూర్ గ్రామానికి చెందిన 1992-1993 SSC బ్యాచ్ కి చెందిన 15 మంది స్నేహితులందరూ కలిసి కీర్తిశేషులు చింతకాయల సమ్మయ్య చిన్న కూతురి వివాహానికి రూ.1,21,000 అందజేశారు. కార్యక్రమంలో తోటి స్నేహితులు పుస్కూరి రాజు,పుస్కూరి మధుకర్ రావు,పుస్కూరి,సోమేశ్వరరావు,తాళ్ల పెల్లి కరుణాకర్, ఎండీ . జలీల్, పొలాస సోమన్న తదితరులు పాల్గొన్నారు.









# జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు

■ **టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రెడ్డి**

**పాలకుర్తి వాణి, హైదరాబాద్ :** జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులు అని టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్రెడ్డి అన్నారు. హైదరాబాద్ ఆర్టీసీ క్రాస్ రోడ్డులో ఏర్పాటు చేసిన నేషనల్ యూనియన్ ఆఫ్ జర్నలిస్ట్ ఇండియా వారి జాతీయ కార్యవర్గ సమావేశంలో రాష్ట్ర మంత్రి వివేక్ వెంకటస్వామి తో కలిసి టీపీసీసీ వైస్ ప్రెసిడెంట్ ఝాన్సీ రాజేందర్ రెడ్డి హాజరయ్యారు.జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కృషి చేస్తుందని అన్నారు. ఈ సందర్భంగా జర్నలిస్టులను శాలువాలతో సత్కరించారు. జర్నలిస్టులు సమాజానికి మార్గదర్శకులని, ప్రజల సమస్యలను వెలుగులోకి తీసుకువచ్చే బాధ్యతాయుతమైన వృత్తి నిర్వహిస్తున్నారని కొనియాడారు. జర్నలిస్టుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం కట్టుబడి ఉందని వారికి తగిన సౌకర్యాలు కల్పించే దిశగా ఏర్పాట్లు చేస్తుంది అని పేర్కొన్నారు. ప్రత్యేకంగా చిన్న గ్రామీణ ప్రాంతాల్లో పనిచేస్తున్న జర్నలిస్టులు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, వారి సంక్షేమం కోసం స్పష్టమైన విధానాలు తీసుకురావాల్సిన అవసరం ఉందని అన్నారు. జర్నలిస్టుల హక్కుల పరిరక్షణ కోసం తాము ఎప్పుడూ అండగా ఉంటామని వారు హామీ ఇచ్చారు.కార్యక్రమంలో పలువురు రాష్ట్ర నాయకులు, జర్నలిస్టు సంఘాల ప్రతినిధులు ఇతర ప్రముఖులు తదితరులు పాల్గొన్నారు.


WANTED విలేకరులు కావలెను

పాలకుర్తి వాణి దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, మండల విలేకరులు కావలెను. తెలుగు భాషపై పట్టు, ప్రజా సమస్యలు, సమకాలీన రాజకీయాలపై అవగాహన ఉండి.. రాయగల వారికి ఇదే మా ఆహ్వానం..

9866366702, 9963261745




Printed and Published by **DHEERAVATH SREENU NAIK** on behalf of DHEERAVATH SREENU NAIK, Printed at SHASHI PRINTING PRESS Flat No.58675/9/6, Ashok Nagar, Kamareddy, Tela gana, 503111., Published at 4-109/3, Palakurthy, Jangaon District. Telangana , 506252, editor DHEERAVATH SREENU NAIK. Ph : **9866366702**, RNI: TGTEL/25/A2341